

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



మంగళవారం, 18 ఫిబ్రవరి 2025




# మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను మార్చి 14వ తేదీన నిర్వహిస్తారు. పిఠాపురంలో ఈ వేడుకలను చేపట్టాలని పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్ రేట్ తో జనసేన విజయ బావుటా ఎగుర వేసింది. ఎన్నికల అనంతరం నిర్వహిస్తున్న ఆవిర్భావ సభ ఇది.

## కూటమి అభ్యర్థుల విజయమే జనసేన లక్ష్యం

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం ప్రణాళికాబద్ధంగా పని చేద్దాం**

**ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల జనసేన శ్రేణుల ఆత్మీయ సమావేశంలో నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి ప్రణాళికబద్ధంగా పని చేసి, ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలుపించుకుందామని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. 2024 సార్వతిక ఎన్నికల్లో తెనాలి నియోజకవర్గంలో జనసేన పార్టీ విజయానికి ఆయన ఎంతగానో సహకారం అందించారని... ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనందరం కలిసికట్టుగా పనిచేసి ఆయన విజయానికి కృషి చేద్దామని అన్నారు. ఆయనకు మంత్రిగా పని చేసిన అనుభవం ఉందని, అలాంటి వ్యక్తిని శాసనమండలికి పంపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, జిల్లాల అధ్యక్షులు, నియోజక వర్గాల ఇంచార్జిలు, పీఓసీలు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, వీర మహిళ ప్రాంతీయ కో ఆర్డినేటర్లు, క్షేత్ర స్థాయి నాయకులతో సోమవారం విజయవాడలోని శ్రీ శేషసాయి కళ్యాణవేదికలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లాకు ఇంఛార్జి మంత్రిగా ఉన్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "వైసీపీ తన ఐదేళ్ల పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. వైసీపీ నాయకులు సొంత ఆస్తులను కూడబెట్టుకోవడానికి ప్రజాధనాన్ని లూటీ చేశారు. వైసీపీ పాపాలకు చరమగీతం పాడి ప్రజలకు మేలు జరగాలని పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేశారు. ముఖ్యంగా కూటమి పార్టీలు కలిసికట్టుగా ఎన్నికలకు వెళ్లాలని నాలుగు శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను తగ్గించుకున్నారు. ఆయన త్యాగాలను ప్రజలు గుర్తించారు కనుకే ఈరోజు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అఖండ మెజార్టీతో విజయం సాధించింది.

**ప్రతి పోరాటంలో మీ పాత్ర కీలకం**

జనసేన పార్టీ స్థాపించిన దగ్గర నుంచి, క్షేత్రస్థాయిలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లిన వరకు జన సైనికులు, వీర మహిళలు చేసిన సేవలు మరువలేనివి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో కీలకంగా వ్యవహరించారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దులో పోలీసులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అడ్డుకున్నప్పుడు మీరు చేసిన పోరాటం మరువలేనిది. ఈ రోజు మేము మంత్రులుగా, శాసనసభ్యులుగా ఉన్నామంటే దానికి కారణం ఎన్నికల్లో మీరు చూపించిన తెగువే. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నామన్నా, శాసనసభలో 21 స్థానాలతో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించామన్నా దానికి గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రతి జనసైనికుడు, వీరమహిళ పడిన కష్టమే కారణం.

ఎప్పుడూ ప్రజాపక్షమే

జనసేన పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశాం. ముఖ్యంగా కౌలు రైతుల ఆత్మహత్యలపై ప్రతి జిల్లాలో పర్యటించి వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడ్డాం. ధాన్యం కొనుగోళ్లల్లో దగా పడ్డ రైతులకు అండగా నిలబడటానికి గోదావరి జిల్లాల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రెండుసార్లు పర్యటించారు. కాకినాడలో దీక్ష చేశారు. అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వం పెట్టిన రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలను నెల రోజుల్లో రైతులకు చెల్లించాం. ధాన్యం కొన్న 24 గంటల్లో అన్నదాతల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో వైసీపీ ప్రభుత్వం 4.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ఇంకా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. శ్రీ చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, స్వర్ణాంధ్ర 2047 విజన్ తో ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రచిస్తున్నాం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి చంద్రబాబు గారు రాత్రిపగలు తేడా లేకుండా కష్టపడుతున్నారు.

**ఎవరినీ వదలబోము**



కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవు. అలా అని గత ఐదేళ్ల కాలంలో అకారణంగా జనసైనికులు, వీరమహిళలపై దాడులు చేసిన వారిని వదలబోము. ముఖ్యంగా సోషల్ మీడియాలో వీర మహిళల వ్యక్తిత్వ హననం చేశారు. ప్రభుత్వ చేతకానితనాన్ని సోషల్ మీడియాలో ప్రశ్నించిన పాపానికి జన సైనికులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించారు. వాటిని మేము అంత తేలిగ్గా మరిచిపోం. అక్రమ కేసులు బనాయించిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటాం. మరో ఎనిమిది రోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రతి ఒక్కరు సమష్టిగా పని చేసి కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాల"ని కోరారు.

**సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తిని కొనసాగిద్దాం: కందుల దుర్గేష్**

రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "2024 సార్వత్రిక ఎన్నికల విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో దానిని కొనసాగించాలి. వచ్చే ఐదేళ్లలో అద్భుతమైన పాలన ప్రజలకు అందాలి అంటే రాష్ట్రంలో ఎటువంటి ఎన్నికలు జరిగినా కూటమి అభ్యర్థులే గెలిపించుకోవాలి. ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి రాజకీయంగా చాలా అనుభవం ఉంది. ఆయన్ను గెలిపించుకుంటే నిరుద్యోగుల సమస్యలు, ఇతర అంశాలపై మండలిలో గొంతు విప్పగలరు. వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుకుంటూ కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తారీఖున జీతాలు ఇస్తున్నాం. ఈ ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు.

**రాష్ట్రం కోసం రేయింబవళ్లు కష్టపడుతున్నారు : ఆలపాటి రాజేంద్రప్రసాద్**

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ... " కూటమి తరపున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శ్రీమతి పురందేశ్వరి లకు కృతజ్ఞతలు. సార్వతిక ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. ప్రజల తీర్పును శిరసావహిస్తూ కూటమి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రేయింబవళ్లు కష్టపడుతున్నారు. ఎన్నో సమస్యలతో ఉన్న రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వానికి ఇచ్చాం. వాటిని పరిష్కరించాలంటే ప్రభుత్వానికి మనందరికి సహకారం అవసరమ"ని అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, ఎమ్మెల్సీ పి.అశోక్ బాబు, ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు వడ్రాణం మార్కండేయ బాబు, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, నయుబ్ కమల్, అక్కల గాంధీ, బండి రామకృష్ణ, శ్రీమతి రావి సౌజన్య, శ్రీమతి మల్లెపు విజయలక్ష్మి, జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 18 ఫిబ్రవరి 2025




# ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయల జయంతి వేడుకలు



శతఘ్ని న్యూస్: శ్రీ కృష్ణదేవరాయలు వారి 555 జయంతి సందర్భంగా కర్ణాటక కె.ఆర్ పురంలో బలిజ యువశక్తి, శ్రీ యోగి నారాయణ స్వామి బలిజ ఐక్యతా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయలు వారి జయంతి వేడుకలు, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.కె ఆదికేశవుల తనయుడు డి.కె శ్రీనివాస్, రామయ్య ఎడ్యుకేషన్స్, కైవారం దేవస్థానము నిర్వాహకులు జయరాం రామయ్య, కృలాస్యపాల్య మార్కెట్ ఏరియా ఎమ్మెల్యే దేవరాజ్ సతీమణి శ్రీమతి మమతా దేవరాజ్, జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాయలసీమ రీజనల్ కో–ఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత, డి.కె చైతన్య లలితాంబిక, దక్షిణ భారతదేశ క.టీవీ అధ్యక్షులు దాసరి రాము, బిజెపి రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, పలమనేరు బలిజ సంఘం అధ్యక్షులు ఆకుల గజేంద్ర, పలు విద్యాసంస్థల అధినేతలు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి అమూల్యమైన సందేశం బలిజల గురించి, బలిజల చరిత్ర గురించి తమ ప్రసంగాల ద్వారా తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాళ్ళ సీమని రతనాల సీమగా భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 500 చెరువుల ద్వారా ప్రజల దాహాన్ని, రైతుల పంటలకు భారతదేశ ప్రజలు ఆకలి చావుల నుండి రక్షించిన మహా చక్రవర్తి శ్రీ శ్రీకృష్ణ దేవరాయలు వారు అని తెలుగు జాతికి కీర్తి తెచ్చిన మహనీయులు అని దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలుగు వారి గొప్పతనాన్ని నలుమూలల చాటించిన మహోన్నతమైన చక్రవర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె బలిజ నాయకులు హరిప్రసాద్, జానేంద్ర, బండి బాలాజీ, బాలాజీ నాయుడు, ప్రకాష్ మగధీర, కోలార్ గౌవర్ధన్, కిషోర్, మురళి, వినయ్, పెద్ద ఎత్తున బలిజ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: శ్రీ శ్రీ శ్రీ కృష్ణదేవరాయుల వారి 555వ జయంతి వేడుకల్లో జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు. బలిజ సంఘం ఆహ్వానం మేరకు ఈ వేడుకలో పాల్గొని శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ సాహితీ సమరాంగణ సార్వభౌముడు, అష్ట దిగ్గజ కవులను కొలువులో చేరదీసిన కవీంద్రుడు, దేశ భాషలందు తెలుగు లెస్స అని పలికిన చక్రవర్తి 21 సంవత్సరాల పాటు విజయనగర సామ్రాజ్యాన్ని దిగ్విజయంగా పాలించిన వీరుడని కొనియాడారు. ప్రతిఒక్కరూ శ్రీకృష్ణదేవరాయల సేవలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఏ రంగంలో ఉన్నా బలిజలందరూ రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మధు, రాజేష్, శివ, భూషణం, మల్లి, జాకీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గం, ప్రభాకర్ రెడ్డి నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సాగర్ మరియు కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ ఆంజనేయ, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ దత్తాత్రేయ, శ్రీ రామలింగేశ్వర, శ్రీ ఆదిత్య నవగ్రహ మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు బోగాది వెంకటేశ్వరరావు, కొల్లా శంకర్, అడబాల షణ్ముఖ, బలిజేపల్లి శంకర్రావు, బిజెపి నాయకులు బూరుగుపల్లె రామ్మోహన్, సతీష్ గౌడ్, కాలనీ జనరల్ సెక్రెటరీ దత్తు, వెంకటేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.








## గిరిజనుల భూములను ఆన్లైన్ రికార్డుల నందు చేర్చండి: మేకల కృష్ణ



శతఘ్ని న్యూస్: ప్రత్తిపాడు నియోజకవర్గం, శంఖవరం మండలం, పెదమల్లాపురం పంచాయతీ పరిధిలో గల సిద్దివారిపాలెం, శృంగధార, యరకపురం, అంకంపాలెం, పెదమల్లాపురం రెవెన్యూ పరిధిలోగల కొండపోడు పట్టాలు కలిగి పాసుపుస్తకములు కలిగి ఉన్న కాని ఖాతాలు నెంబర్లు కలిగి ఉన్నా కాని లబ్దిదారులకు సంబంధించి మీ భూమి ఆన్లైన్లో కనిపించకపోవడంతో ఆందోళన చెంది ఆయా గ్రామాల మహిళ, పురుష రైతులు సోమవారం శంఖవరం మండల తహసీల్దారుకి ఫిర్యాదు చేయుట గూర్చి దరఖాస్తుతో తహసీల్దారు కార్యాలయానికి వచ్చి సుమారు 100 మంది బాధితులు పిర్యాదు చేయడం జరిగినది. ఈ విషయమై ఫిర్యాదుదారులకు తహసీల్దారు వ్యక్తిగతంగా ఎవరికి వారు దరఖాస్తులు చేసుకోమని చెప్పడం జరిగినది. అనంతరం దరఖాస్తుల పరిశీలించడం వారి పూర్వం రికార్డులు ప్రకారం వారి భూములను వారి పేరన తప్పక ఆన్లైన్ చేయడం జరుగుతుందని తహశీల్దారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికమ్యూనికేషన్స్ సలహామండలి సభ్యులు మేకల కృష్ణ, శంఖవరం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తలపంటి అప్పారావు(బుజ్జి), దక్షిణ మధ్య రైల్వే వినియోగదారులు సలహామండలి సభ్యులు గోర్లి నాగేశ్వరరావు, జర్తా సరస్వతి, లోతా వెంకటరమణ, ఆవూరి నాగేశ్వరరావు, బొపల్లి రాజ్ కుమార్, ఆవూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఫిబ్రవరి 2025







## స్నేహిత ఫౌండేషన్ అధ్యక్షురాలు సూర్యశ్రీలక్ష్మికి సత్కారం

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, భరతమాత పూజోత్సవం మరియు భరతముని జయంతి సందర్భంగా సంస్కార భారతి, ఆకోండి సింహాచలం ట్రస్ట్ వారు పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్నేహిత ఫౌండేషన్ సేవలను గుర్తించి సంస్థ అధ్యక్షురాలు నూలు సూర్యశ్రీలక్ష్మి కి అవార్డ్ ఇచ్చి సత్కరించారు.




## పుంగనూరు పుష్కరిణికి మంచి రోజులు..!

**జనసేన నాయకుడు వేణుగోపాల్ రెడ్డి చొరవతో పనులు ప్రారంభం**

శతఘ్ని న్యూస్: పుంగనూరు, అమరశిల్పి జక్కన్న కుమారుడు చెక్కిన అద్భుతమైన కళాత్మకమై హాసిల్లుతున్న చారిత్రక పుంగనూరు పుష్కరిణికి మంచి రోజులు వచ్చాయి. దాదాపు 50 ఏళ్లుగా ఈ పుష్కరిందో నీరు వెలుపలకు వెళ్లేందుకు మార్గం మూసుకుపోయింది. క్రీస్తు శకం 1644లో పునర్నిర్మించబడిన పుంగనూరు కోనేరుకు మళ్లీ మంచి రోజులు రానున్నాయి. హిందూ జాగరణ సమితి సభ్యులు కోనేరు సమస్యను జనసేన నాయకుడు ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అధినేత వేణుగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన వేణుగోపాల్ రెడ్డి పుష్కరిణికి సంప్రోక్షణ సర్వశుద్ధి తో పాటు, పుష్కరిణిలో నిండి ప్రవహించే అదనపు నీరు వెలుపలికి వెళ్లే మార్గాన్ని పునరుద్ధరించేందుకు సోమవారం నుంచి చర్యలు చేపట్టారు. ఈ మేరకు పుష్కరిణివెనుక కోనేటి పాలెం నుంచి తాటిమాకుల పాలెం దారిలో ఎప్పుడో వందల ఏళ్ల క్రితం పాలకులు ఏర్పాటు చేసిన కోనేరు నీరు ప్రవహించే మార్గాన్ని జెసిబిలతో మళ్లీ త్రవ్వించి నీటి ప్రవాహం విశాలంగా వెళ్లేందుకు మార్గం సిద్ధం చేస్తున్నారు. భవిష్యత్తులో కోనేరు నీరు వెలుపలకు వెళ్లే మార్గం మూసుకుపోకుండా మళ్ళీ సమస్య రాకుండా ఉండేందుకు ఈ దారి వెంబడి పటిష్టమైన కాలువ నిర్మాణాన్ని చేపట్టేందుకు వేణుగోపాల్ రెడ్డి సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా వేల సంవత్సరాల చరిత్ర కలిగిన చారిత్రక పుంగనూరుకు పట్టుకొమ్మలా వర్ధిల్లుతున్న పుంగనూరు కోనేరు పునరుద్ధరించే చర్యలు చేపట్టిన జనసేన నేత వేణుగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు చెబుతోంది పుంగనూరు.



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘనస్వాగతం



**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘనస్వాగతం పలికిన డా.పసుపులేటి హరి ప్రసాద్**

శతఘ్ని న్యూస్: అంతర్జాతీయ దేవాలయ సమ్మేళన సభకు తిరుపతికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జనసేన పార్టీ పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ ఎయిర్పోర్ట్ నందు కలిసి శాలువా కప్పి ఘన స్వాగతం పలకడం జరిగింది.



**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘనస్వాగతం పలికిన శ్రీమతి వినుత కోటా**

తిరుపతిలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ దేవాలయాల మహా కుంభ్ సదస్సు కార్యక్రమం కొరకు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా, కోటా చంద్రబాబు తిరుపతి విమానాశ్రయం నందు ఘన స్వాగతం పలకడం జరిగింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే

శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా, టి.నర్సాపురం మండలంలో మక్కినవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.డి.ఏ కూటమీ నాయకులతో కలిసి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఎమ్మెల్సీ ఎన్నికలు సంబంధించి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రస్తుత గవర్నమెంట్ సి.ఎం నారా చంద్రబాబు నాయుడు విజన్ తో ఎంత చక్కగా అభివృద్ధి చెందుతుందో చూస్తున్నారు, ప్రభుత్వం వచ్చిన ఆరు మాసాలలోపే డిఎస్సీ జాబ్స్ తీసిన ఘనత మన ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వానిదే, గత ప్రభుత్వం ఉపాధ్యాయులను ఎంత ఇబ్బంది పెట్టిందో చూశారు, కాబట్టి ఇదే మనకు మంచి అవకాశం, మన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మంచి విలువలతో కూడియున్న వ్యక్తి, వీరిని గెలిపిస్తే మనకు మంచి జరుగుతుంది, కావున భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ అడపా నాగరాజు, జనసేన నాయకులు కార్యకర్తలు, టిడిపి నాయకులు శ్రీరామ్ మూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవిని మర్యాదపూర్వకంగా కలిసిన డా.వంపూరు గంగులయ్య

శతఘ్ని న్యూస్: రంపచోడవరం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషా దేవిని సోమవారం అరకు పార్లమెంటరీ ఇంచార్జ్ డాక్టర్.వంపూరు గంగులయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు రానున్న పంచాయతీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల అధ్యక్షుడు పిఆర్పి శీను, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, రాజవొమ్మంగి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి త్రిమూర్తులు, అడ్డతీగల మండలం నాయకులు కుప్పాల జయరాం, చింతూరు మండల అధ్యక్షులు మడివి రాజు, ఎటపాక మండలం అధ్యక్షులు గంగాధర్, గంగవరం మండల అధ్యక్షులు కుంజం సిద్దు, మారేడుమిల్లి మండల నాయకులు దుర్గాప్రసాద్, దేవీపట్నం మండల అధ్యక్షులు వెంకటరాయుడు వైరామవరం మండలం నాయకులు పుష్ప రాజ్, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొత్త స్కూల్ బిల్డింగ్ నిర్మించాలని వినతి



శతఘ్ని న్యూస్: రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవికి వై రామవరం గ్రామం జడ్.పి.హెచ్. ఎస్ స్కూల్ శిథిలావస్థకు చేరిందని 5 నుండి తరగతి 10 తరగతి వరకు పిల్లలు చదువుకోవడానికి ఇబ్బంది కలుగుతుందని మాకు కొత్త బిల్డింగ్ నిర్మించాలని మరియు టీచర్లని కొరత ఉందని ఈ రెండు సమస్యలను ఎమ్మెల్యే శిరీషకి వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వై రామవరం మండలం జనసేన పార్టీ నాయకులు పుష్ప రాజు, బాబురావు, దుర్గ బాబు, అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం అందజేయడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 18 ఫిబ్రవరి 2025




# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని గెలిపించాలి



శతఘ్ని న్యూస్: నరసాపురం, ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి, పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని కోరుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ప్రభుత్వ విప్ మరియు నరసాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు నియోజకవర్గ అబ్జర్వర్ సూర్యనారాయణ రాజు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మొగల్తూరు మండలంలోని నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో కెపిపాలెం సౌత్ మరియు నార్త్ పేరుపాలెం సౌత్ మరియు నార్త్ ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని కలిసి, కరపత్రాలను పంపిణీ చేసి, మీ 1.వ ప్రాధాన్యత ఓటు పేరాబత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపికృష్ణ, గుబ్బల నాగరాజు అందే దొరబాబు వెంకటలక్ష్మి, గుబ్బల మారాజు, ఉప్పులూరు రాంబాబు, అందే జగదీష్, అందే శివ, తాతాజీ, సత్యనారాయణ మరియు జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.కే.యూ వి.సి, రిజిస్ట్రార్ లను కలిసిన భారత విశిష్ట వ్యక్తి రామ్ భూపాల్ రెడ్డి

**రామ్ భూపాల్ రెడ్డిని అభినందించిన వి.సి, రిజిస్ట్రార్ తదితరులు**



శతఘ్ని న్యూస్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యాలయం ద్వారా ఇటీవల కాలంలో జాతీయ స్థాయిలో విశిష్ట వ్యక్తులుగా సుమారు 100 మంది వ్యక్తులను ప్రత్యేకంగా గుర్తించడం జరిగింది. సదరు 100 మందిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి ఎంపిక కాబడిన అతి కొద్ది మంది వ్యక్తులలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని రాచర్ల మండలం, యడవల్లి గ్రామానికి చెందిన విశ్రాంత హెడ్మాస్టర్ ఎం. రామ్ భూపాల్ రెడ్డి సోమవారం ఉదయం ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్టార్ బి.హరిబాబు తదితరులను గౌరవ పూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్ భూపాల్ రెడ్డిని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు తదితరులు భారత దేశ స్థాయిలో విశిష్ట వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపును పొందిన ఎం.రామ్ భూపాల్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన అనంతరం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ క్యాలెండర్ ను ఆయనకు బహుకరించడం జరిగింది.

## ఏ.కే.యూలో ఎంపీఈడి పుస్తకావిష్కరణ

**పుస్తక రచయితను అభినందించిన వి.సి, రిజిస్ట్రార్**

శతఘ్ని న్యూస్: ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తోబాటు ఇతర యూనివర్శిటీలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నందు మాస్టర్స్ డిగ్రీ (ఎం.పి.ఎడ్) చేస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ రచించిన "అడ్వాన్సింగ్ ఫిషియోలజీ, అప్లైడ్ స్టాటిస్టిక్స్ అండ్ లైఫ్ స్టైల్ మేనేజ్మెంట్" పుస్తకాన్ని ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరులు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.సి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ దేవీ వర ప్రసాద్ రచించిన ఎం.పి.ఎడ్ మొదటి సెమిస్టర్ పుస్తకం విద్యార్థులకు కోర్సు పరంగానే కాకుండా ఇతరత్రా ఉద్యోగ అవకాశాలకు సంభందించి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. పాఠ్యాంశాలను సులభ శైలిలో అర్థం చేసుకొని విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు తయారు కావడానికి ఈ పుస్తకం ఎంతగానో ఉపకరిస్తుందని ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు అన్నారు. ఈ సందర్భంగా వి.సి, రిజిస్ట్రార్ తదితరులు పుస్తక రచయిత డాక్టర్ దేవీ వర ప్రసాద్ ను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు ఏ.వెంకటేశ్వర్లు తోబాటు ఎం.పి.ఎడ్ మొదటి సెమిస్టర్ విద్యార్థులు, ఏ.కే.యూ సిబ్బంది పాల్గొన్నారు.



## కూటమి అభ్యర్థి విజయం సాధించేలా అందరూ కలిసి పనిచేయాలి: సంధ్యారాణి

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండలో పొలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి ఆధ్వర్యంలో కూటమి నాయకులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జయకృష్ణ మరియు జి.సి.సి ఛైర్మన్ కిడారి శ్రవణ్ హాజరై కూటమి అభ్యర్థి విజయానికి మద్దతు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించేలా అందరూ కలిసి పనిచేయాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు చేసిన అన్యాయాన్ని బలంగా ప్రచారం చేయాలని సూచించారు. జీతాలు ఆలస్యం, మరుగుదొడ్లు శుభ్రం చేయించడం వంటి వివాదాస్పద నిర్ణయాలు ఉపాధ్యాయులకు గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కుటుంబ సాధికార సారథులను(కె.ఎస్.ఎస్) బలోపేతం చేయాలి అని ఆమె సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో "కుటుంబ సాధికార సారథులు" (కె.ఎస్.ఎస్) కీలక భూమిక పోషించనున్నారు. ప్రతి ఉపాధ్యాయుని కుటుంబ సభ్యుల ద్వారా ప్రచారం విస్తరించి, ఉపాధ్యాయుల సమస్యలు సామాజిక మద్దతుగా మారేలా చూడాలని అన్నారు.




## గ్రామాల్లో ఆధార్ కేంద్రాల ఏర్పాటు చేయాలి

**జాయింట్ కలెక్టర్‌కు జనసేన నాయకుల వినతి**



శతఘ్ని న్యూస్: నెల్లూరు, గ్రామాల్లో ఆధార్ కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయము జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో గిరిజన సమస్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గిరిజనులు నివసించే ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అట్టడుగు వర్గాలైన గిరిజనుల పట్ల చిన్నచూపు తగదని తెలిపారు. పాలకులు మారుతున్నా గిరిజనలకు మాత్రం న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, పవన్ యాదవ్, కలువాయి మండల నాయకులు మనోహర్, యాసిన్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఫిబ్రవరి 2025


# ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విస్తృత ప్రచారం



**భాష్యం స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్ లో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం, ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. అందులో భాగంగా స్థానిక భాష్యం స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రచారం నిర్వహించి ఉపాధ్యాయులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించలేదని, కూటమి ప్రభుత్వం గడిచిన ఆరు నెలల కాలంలో చేసిన అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని, ఫిబ్రవరి 27వ తారీకు జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకె తమ విలువైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశీ, పుల్లా బాబి, ఎన్వీ సత్యనారాయణ, అడబాల నారాయణమూర్తి, మైలవరపు రాజేంద్రప్రసాద్, మద్దాల మణికుమార్, పైబోయిన వెంకట్రామయ్య, అడబాల మురళీ, గట్టిమ్ నాని తదితరులు పాల్గొన్నారు.


